








PDF created with pdfFactory trial version www.pdffactory.com

# విఘ్నేశ్వర పూజ

మంత్రః : గణానాం త్వా గణపతిగ్ం హవామహే,

కవిం కవీనా ముపమశ్రవస్తమం,

జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత,

ఆ న శ్శృణ్వ న్నూతిభి స్సీదసాదనమ్.

శ్రీ మహాగణాధిపతయే నమః. ధ్యాయామి, ఆవాహయామి, రత్న సింహాసనం సమర్పయామి, పాదయోః పాద్యం సమర్పయామి, హస్తయో రర్ఘ్యం సమర్పయామి, శుద్ధాచమనీయం సమర్పయామి,

ఓం ఆపో హిష్ఠామయోభువ స్తా న ఊర్జే ద ధాతన,

మహేరణాయ చక్షసే.

యో వ శ్శివతమో రస స్తస్యభాజయతేహ నః,

ఉశతీరివ మాతరః. తస్మా అరంగ మామవో యస్య క్షయాయ జిన్వథ.

ఆపో జనయథా చ నః

శ్రీ మహాగణాధిపతయే నమః, శుద్ధోదక స్నానం సమర్పయామి.

స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

అభివస్త్రా సువసనా న్యర్షాభిధేనూ స్సుదుఘాః పూజమానః,

అభిచంద్రా భర్తవేనో హిరణ్యాభ్యశ్వాన్ రథినో దేవ సోమ.

శ్రీ మహాగణాధిపతయే నమః, వస్త్రయుగ్మం సమర్పయామి.

యజ్ఞోపవీతం పరమం పవిత్రం

ప్రజేపతే ర్య త్సహజం పురస్తాత్,



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆయుష్య మగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం,

యజ్ఞోపవీతం బల మస్తు తేజః,

శ్రీ మహాగణాధి పతయే నమః, యజ్ఞోపవీతం సమర్పయామి,

గంధద్వారాం దురాధర్షాం, నిత్య పుష్టాం కరీషిణీం,

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తా మిహోపహ్వయే శ్రియమ్.

శ్రీ మహాగణాధిపతయే నమః, దివ్యశ్రీచందనం సమర్పయామి.

ఆయనే తే పరాయణే, దూర్వా రోహంతు పుష్పిణీః,

హ్రదాశ్చ పుండరీకాణి, సముద్రస్య గృహే ఇమే.

శ్రీ మహాగణాధిపతయే నమః గంధస్యోపరి అలంకరణార్థం

అక్షతాన్ సమర్పయామి.

## పుష్పైః పూజయామి

ఓం సుముఖాయ నమః, ఓం ఏకదంతాయ నమః, ఓం కపిలాయ నమః, ఓం గజకర్ణకాయ నమః, ఓం లంబోదరాయ నమః, ఓం వికటాయ నమః, ఓం విఘ్న రాజాయ నమః, ఓంగణాధిపాయ నమః, ఓం ధూమకేతవే నమః, ఓం గణాధ్యక్షాయ నమః, ఓం ఫాలచంద్రాయ నమః, ఓం గజాననాయ నమః, ఓం వక్రతుండాయ నమః, ఓం శూర్పకర్ణాయ నమః, ఓం హేరంబాయ నమః, ఓం స్కందపూర్వజాయ నమః, ఓం శ్రీమహాగణాధిపతయే నమః. నానావిధ పరిమళ పుష్పాణి సమర్పయామి.

## ధూపాదయః

శ్లో॥వనస్పత్యుద్భవైర్దివ్యై, ర్నానాగంధై స్సుసంయుతః, ఆఘ్రేయ స్సర్వదేవానాం, ధూపోఽయం ప్రతిగృహ్యతామ్.శ్రీ మహాగణాధిపతయే నమః, ధూపమాఘ్రాపయామి, సాజ్యం త్రివర్తిసంయుక్తం, వహ్నినా యోజితం ప్రియం, గృహాణ మంగళం దీపం, త్రైలోక్య తిమిరాపహమ్.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

భక్త్యా దీపం ప్రయచ్ఛామి, దేవాయ పరమాత్మనే,

త్రాహి మాం నరకా ద్ఘోరా ద్దివ్య జ్యోతి ర్నమోఽస్తుతే.

శ్రీ మహాగణాధిపతయే నమః, దీపం దర్శయామి,

ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

## నైవేద్యం

(నైవేద్యమును సమర్పించుచు ఈ క్రింది మంత్రమును చదవాలి.)

ఓం భూర్భువ స్సువః – ఓం తత్ సవితు ర్వరేణ్యం; భర్గో దేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్.

సత్యం త్వర్తేన పరిషించామి. (ఋతం త్వా సత్యేన పరిషించామి – అని రాత్రి చెప్పవలెను.)

శ్రీమహాగణాధిపతయే నమః, నైవేద్యం సమర్పయామి, అమృతమస్తు, అమృతోపస్తరణ మసి,

ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా,

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, ఉత్తరాపోశనం సమర్పయామి – హస్తౌ ప్రక్షాళయామి – పాదౌ ప్రక్షాళయామి – శుద్ధాచమనీయం సమర్పయామి.

శ్లో॥ పూగీఫలై స్సకర్పూరై, ర్నాగవల్లీదళై ర్యుతం

ముక్తా చూర్ణసమాయుక్తం, తాంబూలం ప్రతి గృహ్యతామ్

శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి.

గణానాం త్వా గణపతిగ్ం హవామహే,

కవిం కవీనా ముపమశ్రవ స్తవం.

జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత,



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శ్రీ మహాగణాధిపతయే నమః. సువర్ణదివ్య మంత్రపుష్పం సమర్పయామి.

ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ త్సమర్పయామి,

యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు,

న్యూనం సంపూర్ణతాం యాతి, సద్యో వందే త మచ్యుతమ్.

మంత్రహీనం క్రియాహీనం, భక్తిహీనం గణాధిప,

య త్పూజితం మయా దేవ, పరిపూర్ణం తదస్తు తే.

అనయా ధ్యానావాహనాదిషోడశోపచారపూజయా చ భగవాన్ సర్వాత్మకః శ్రీ

మహాగణాధిపతి స్సుప్రీత స్సుప్రసన్నో వరదో భూత్వా ఉత్తరే శుభకర్మణ్యావిఘ్న మస్త్వితి

భవంతో బ్రువంతు. ఉత్తరే శుభకర్మణ్యావిఘ్నమస్తు.

శ్రీగణాధిపతిప్రసాదం శిరసా గృహ్ణామి.

శ్లో॥ సహస్రపరమా దేవీ, శతమూలా శతాంకురా,

సర్వగ్ం హరతు మే పాపం, దూర్వా దుస్స్వప్న నాశనీ,

గణపతిం యథాస్థాన ముద్వాసయామి.

యజ్ఞేన యజ్ఞమయ జంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్,

తేహ నాకం మహిమాన స్సచంతే, యత్ర పూర్వే సాధ్యా స్సంతి దేవాః.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# నవగ్రహ పూజ

**సూర్యగ్రహణం**

1. ఆసత్యేనేత్యస్య మంత్రస్య హిరణ్యస్తూప ఋషిః

సవితా దేవతా, త్రిష్టు ప్ఛందః,

(మమ)యజమానస్యాఽధిదేవతాప్రత్యధి దేవతా సహిత సూర్యగ్రహ ప్రసాద సిద్ధర్థే సూర్యగ్రహోఽఽరాధనే వినియోగః.

శ్లో॥ వేదీ మధ్యే లలితకమలే కర్ణికాయాం రథస్థ

స్సప్తాఽశ్వోర్కోఽరుణరుచిపుస్సప్తరజ్జు ర్ద్వి బాహుః

గోత్రే రమ్యే బహువిధగుణే కాశ్యపాఖ్యే ప్రసూతః

కాళింగాఖ్యే విషయజనితః ప్రాఙ్ముఖః పద్మహస్తః.

శ్లో. పద్మాసనః పద్మకరో ద్విబాహుః, పద్మద్యుతి స్సప్తతురంగవాహః

దివాకరో లోకగురుః కిరీటీ మయి ప్రసాదం విదధాతు దేవః

ఆసత్యేన రజసా వర్త మానో, నివేశయన్న మృతం మర్త్యం చ

హిరణ్యయేన సవితా రథేనా దేవో యాతి భువనాని పశ్యన్

ఓం భూ ర్భువ స్సువః, సూర్యగ్రహఽమహాగచ్ఛ

సూర్యగ్రహం, రక్తవర్ణం, రక్తగంధం, రక్తపుష్పం, రక్తమాల్యాంబరధరం, రక్తచ్ఛత్ర ధ్వజపతాకాది శోభితం, దివ్యరథసమారూఢం. మేరుం ప్రదక్షిణీ కుర్వాణం, ప్రాఙ్ముఖం, పద్మాసనస్థం, ద్విభుజం, సప్తాశ్వం, సప్తరజ్జుం, కళింగ దేశాధిపతిం, కాశ్యపగోత్రం.

ప్రభవసంవత్సరే మాఘమాసే శుక్లపక్షే, సప్తమ్యాం, భానువాసరే అశ్వినీనక్షత్రజాతం, సింహరాశ్యధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్రపరివార సమేతం గ్రహమండలే ప్రవిష్టమస్మి న్నధికరణే వర్తులాకారమండలే స్థాపిత స్వర్ణప్రతిమారూపేణ సూర్యగ్రహమావాహయామి స్థాపయామి పూజయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మం॥ ఓం అగ్నిం దూతం వృణీమహే హోతారం విశ్వవేదసం, అస్యయజ్ఞస్య సుక్రతుమ్.

సూర్యగ్రహాధిదేవతాం అగ్నిం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం సూర్యగ్రహస్య దక్షిణతః అగ్ని మావాహయామి స్థాపయామి, పూజయామి.

ఓం కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయ తవ్యసే, వోచేమ శంతమగ్ం హృదే.

సూర్యగ్రహ ప్రత్యధిదేవతాం రుద్రం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం సూర్యగ్రహస్య ఉత్తరతః రుద్రమావాహయామి స్థాపయామి పూజయామి.

## చంద్ర గ్రహాణం

2. ఆప్యాయస్వేత్యస్య మంత్రస్య గౌతమఋషిః

చంద్రో దేవతా, గాయత్రీ ఛందః,

(మమ) యజమానస్యాధిదేవతాప్రత్యధిదేవతాసహితచంద్రగ్రహ ప్రసాదసిద్ధ్యర్థ్యే చంద్రగ్రహారాధనే వినియోగః.

శ్లో॥ ఆగ్నేయభాగే సరథోదశాశ్వశ్చాత్రేయజో యామునదేశజశ్చ.

ప్రత్యఙ్ముఖస్థ శ్చతురశ్రపీఠే గదాధరాంగో హిమవత్స్వభావః.

శ్వేతాంబర శ్శ్వేతవపుః కిరీటీ శ్వేతద్యుతి ర్దండధరో ద్విబాహుః,

చంద్రోఽమృతాత్మా వరదః కిరీటీ శ్రేయాంసి మహ్యం విదధాతు దేవః.

ఓం ఆప్యాయస్వ సమేతు తే విశ్వత స్సోమవృష్ణియం, భవావాజస్య సంగధే.

ఓం భూర్భువ స్సువః. చంద్రగ్రహహా గచ్ఛ.

చంద్రగ్రహం, శ్వేతవర్ణం, శ్వేతగంధం, శ్వేతపుష్పం, శ్వేతమాల్యాంబరధరం, శ్వేతచ్ఛత్ర ధ్వజపతాకాదిశోభితం, దివ్యరథసమారూఢం, మేరుం ప్రదక్షిణీ కుర్వాణం దశాశ్వరథవాహనం, ప్రత్యఙ్ముఖం, ద్విభుజం దండధరం, యామునదేశాధిపతిం, ఆత్రేయ సగోత్రం

సౌమ్య సంవత్సరే కార్తిక మాసే శుక్లపక్షే పౌర్ణమాస్యామిందువాసరే కృత్తికా నక్షత్ర జాతం, కర్కటరాశ్యధిపతిం, కిరీటినం సుఖాసీనం, పత్నీపుత్రపరి వారసమేతం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## అంగారక గ్రహం

3. అగ్నిర్మూర్ధేత్యస్య మంత్రస్య విరూప ఋషిః , అంగారక గ్రహో దేవతా, త్రిష్టుప్ ఛందః .

(మమ) యజమానస్యాధిదేవతాప్రత్యధిదేవతాసహితాంగారక గ్రహప్రసాదసిద్ధ్యర్థే అంగారకగ్రహారాధనే వినియోగః.

శ్లో॥ యామ్యే గదాశక్తి ధరశ్చ శూలీ వరప్రదో యామ్యముఖోఽతిరక్తం.

కుజ స్త్ర్యంవంతీ విషయ స్త్రికోణ స్తస్మిన్ భరద్వాజకులే ప్రసూతః.

రక్తాంబరో రక్తవపుః కిరీటీ చతుర్భుజో మేషగమో గదాభృత్,

ధరాసుత శ్శక్తిధరశ్చ శూలీ సదా మమ స్యా ద్వరదః ప్రశాంతః

ఓం అగ్ని ర్మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా అయం, అపాగ్ంరేతాగ్ంసి జిన్వతి

ఓం భూ ర్భువ స్సువః అంగారక గ్రహేహాఽఽగచ్ఛ

ఓం క్షేత్రస్య పతినా వయగ్ం హితే నేవ జయామసి

గా మశ్వం పోషయిత్వా స నో మృడాతీదృశే.

అంగారకగ్రహప్రత్యధిదేవతాం, క్షేత్రపాలకం, సాంగం సాయుధం, సవాహనం, సశక్తిం, పత్నీపుత్రపరివారసమేతం, అంగారక గ్రహస్యోత్తరతః క్షేత్రపాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

## బుధగ్రహం

4. ఉద్బుధ్యస్వే త్యస్య మంత్రస్య, ప్రస్కణ్వ ఋషిః, బుధగ్రహోదేవతా, త్రిష్టుప్ఛందః.

(మమ) యజమానస్యాధిదేవతా, ప్రత్యధిదేవతాసహిత బుధగ్రహప్రసాదసిద్ధ్యర్థే బుధగ్రహారాధనే వినియోగః.

శ్లో॥ ఉదఙ్ముఖో మాగధదేశజాత శ్చాత్రేయగోత్ర శ్శరమండలస్థం

సఖడ్గ చర్మోరుగదాధరోఽజ్ఞస్త్వ్యైశానభాగే వరదస్తు పీతః

పీతాంబరః పీతవపుః కిరీటీ చతుర్భుజో దండధరశ్చ సౌమ్యః



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## గురుగ్రహం (బృహస్పతి)

5. బృహస్పతే అతియదర్యోత్యస్య మంత్రస్య, గృత్సమదఋషిః, బృహస్పతి గ్రహోదేవతా, త్రిష్టుప్ఛందః (మమ) యజమానస్య అధిదేవత ప్రత్యధిదేవతా సహిత బృహస్పతి గ్రహప్రసాదసిద్ధ్యర్థే బృహస్పతి గ్రహారాధనే వినియోగః.

శ్లో॥ సౌమ్యే సుదీర్ఘే చతురస్రపీఠే రథేఽఙ్గిరాః పూర్వముఖస్వభావః,

దండాక్షమాలాజలపాత్రధారీ సింధ్వాఖ్యదేశే వరద స్సురేశః.

పీతాంబరః పీతవపుః కిరీటీ చతుర్భుజో దేవగురుః ప్రశాంతః,

తథాసిదండం చ కమండలుం చ తథాక్ష సూత్రం వరదోఽస్తు మహ్యమ్.

ఓం బృహస్పతే అతియదర్యో అర్హాద్యుమద్విభా తికతుమజ్జనేషు,

యద్దీదయ చ్ఛవసర్త ప్రజాత తదస్మాసు ద్రవిణం దేహి చిత్రమ్

ఓం భూ ర్భువ స్సువః బృహస్పతి గ్రహేహాగచ్ఛ,

బృహస్పతిగ్రహం, పీతవర్ణం, పీతగంధం, పీతపుష్పం, పీతమాల్యాంబర ధరం పీతచ్ఛత్ర ధ్వజపతాకాదిశోభితం, దివ్యరథసమారూఢం. మేరుం ప్రదక్షిణీకుర్వాణం, పూర్వాభిముఖం, పద్మాసనస్థం, చతుర్భుజం, దండాక్షమాలాధారిణం, సింధు ద్వీపదేశాధిపతిం, ఆంగీరసగోత్రం

ఆంగీరసనామసంవత్సరే వైశాఖమాసే శుక్లపక్షే ఏకాదశ్యాం గురువాసరే ఉత్తరా నక్షత్రజాతం, ధనుర్మీనరాశ్యధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్రపరివార సమేతం

గ్రహమండలే ప్రవిష్టమస్మి న్నధికరణే సూర్యగ్రహస్యోత్తరదిగ్భాగే దీర్ఘచతురస్రమండలే స్థాపిత త్రపుప్రతిమారూపేణ బృహస్పతిగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం బ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తా ద్విసీమత స్సురుచో వేన ఆవః

సబుధ్నియా ఉపమా అస్యవిష్ఠా స్సతశ్చ యోని మసత శ్చ వివః.

బృహస్పతిగ్రహాధి దేవతాం బ్రహ్మాణం సాంగం, సాయుధం, సవాహనం, సశక్తిం, పత్నీపుత్ర పరివారసమేతం బృహస్పతిగ్రహస్య దక్షిణతః బ్రహ్మాణ మావాహయామి స్థాపయామి పూజయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓం ఇంద్రం వో విశ్వత స్పరి హవామహే జనేభ్యః, అస్మాక మస్తు కేవలః.

బృహస్పతి గ్రహ ప్రత్యధిదేవతాం, ఇంద్రం, సాంగం, సాయుధం,

సవాహనం, సశక్తిం, పత్నీపుత్రపరివారసమేతం బృహస్పతిగ్రహస్య ఉత్తరతః ఇంద్ర మావాహయామి స్థాపయామి పూజయామి.

## శుక్రగ్రహం

6. శుక్రం తే అన్యదిత్యస్య మంత్రస్య, భరద్వాజ ఋషిః శుక్రగ్రహో దేవతా, త్రిష్టుప్ఛందః,

(మమ)యజమానస్యాధిదేవతాప్రత్యధిదేవతా సహిత శుక్రగ్రహ ప్రసాదసిద్ధ్యర్థే శుక్ర గ్రహారాధనే వినియోగః.

శ్లో॥ ప్రాచ్యాం భృగు ర్భోజకటప్రదేశ స్స భార్గవః పూర్వముఖ స్వభావః స పంచకోణేశ రథాధిరూఢో దండాక్ష మాలా వరదోఽంబు పాత్రః

శ్వేతాంబరః శ్వేతవపుః కిరీటీ చతుర్భుజోదైత్యగురుః ప్రశాంతః,

తథాసిదండం చ కమండలుం చ తథాక్షసూత్రం వరదోఽస్తు మహ్యమ్.

ఓం శుక్రం తే అన్యద్యజతం తే అన్య ద్విషురూపే అహనీ ద్యౌరివాసి,

విశ్వా హి మాయా అవసి స్వధా వో భద్రా తే పూష న్నిహ రాతి రస్తు.

ఓం భూ ర్భువ స్సువః, శుక్రగ్రహాగచ్ఛ,

శుక్రగ్రహం, శ్వేతవర్ణం, శ్వేతగంధం, శ్వేతపుష్పం, శ్వేతమాల్యాంబరధరం, శ్వేతచ్ఛత్రధ్వజ పతాకాదిశోభితం, దివ్యరథసమారూఢం, మేరుం ప్రదక్షిణీ కుర్వాణం, పూర్వాభిముఖం, పద్మాసనస్థం, చతుర్భుజం. దండాక్షమాలా జటావల్కల ధారిణం. కాంభోజ దేశాధిపతిం భార్గవసగోత్రం.

పార్థివసంవత్సరే శ్రావణమాసే శుక్లపక్షే అష్టమ్యాం భృగువాసరే, స్వాతీనక్షత్ర జాతం తులా వృషభరాశ్యాధిపతిం కిరీటినం సుఖాసీనం పత్నీపుత్రపరివార సమేతం

గ్రహమండలే ప్రవిష్ట మస్మి న్నధికరణే సూర్యగ్రహస్య ప్రాగ్భాగే పంచకోణాకార మండలే స్థాపిత సీస ప్రతిమారూపేణ శుక్రగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం ఇంద్రాణీ మాసు నారిషు సుపత్నీ మహ మశ్రువం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నహ్యాస్యా అపరం చ న జరసా మ రతే పతిః.

శుక్రగ్రహాధిదేవతా మింద్రాణీం సాంగాం సాయుధాం సవాహనాం సశక్తిం పతిపుత్రపరివారసమేతాం శుక్రగ్రహస్య దక్షిణతః ఇంద్రాణీ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం ఇంద్ర మరుత్వంత మిహ పాహి సోమం యథా శార్యాతే అపిబస్సుతస్య.

తవ ప్రణీతీ తవ శూర శర్మన్నా వివాసంతి కవయ స్సుయజ్ఞాః.

శుక్రగ్రహప్రత్యధి దేవతాం ఇంద్రమరుత్వంతం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం శుక్రగ్రహస్య ఉత్తరతః ఇంద్రమరుత్వంత మావాహయామి స్థాపయామి పూజయామి.

### శనిగ్రహం

7. శమగ్ని రగ్నిభి రిత్యస్య మంత్రస్య, హిళింబిఋషిః, శనైశ్చరగ్రహో దేవతా, ఉష్ణిక్ఛందః, (మమ) యజమాన స్యాధి దేవతా ప్రత్యధిదేవతా సహిత శనైశ్చరగ్రహ ప్రసాద సిద్ధ్యర్థే శనైశ్చర గ్రహారాధనే వినియోగః.

శ్లో॥ చాపాసనో గృధ్రరథ స్సునీలః ప్రత్యఙ్ముఖః కాశ్యపజః ప్రతీచ్యాం,

సశూలచాపేషువరప్రదశ్చ సౌరాష్ట్రదేశే ప్రభవశ్చ సౌరీ

నీలద్యుతి ర్నీలవపుః కిరీటీ గృధ్రస్థిత శ్చాపకరో ధనుష్మాన్

చతుర్భుజ స్సూర్యసుతః ప్రశాంత స్సదా స్తు మహ్యం వరమందగామీ

ఓం శమగ్ని రగ్నిభి స్కర చ్ఛన్న స్తపతు సూర్యః.

శం వాతో వా త్వరపా అపస్త్రిధః.

ఓం భూ ర్భువ స్సువః, శనైశ్చర గ్రహమాగచ్ఛ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శ్నైశ్చరగ్రహం, నీలవర్ణం, నీలగంధం, నీలపుష్పం, నీలమాల్యాంబరధరం, నీలచ్ఛత్ర ధ్వజపతాకాది శోభితం, దివ్యరథసమారూఢం, మేరుం ప్రదక్షిణీ కుర్వాణం చాపాసనస్థం, ప్రత్యఙ్ముఖం, గృధ్రరథం, చతుర్భుజం శూలాయుధధరం, సౌరాష్ట్రదేశాధిపతిం, కాశ్యపసగోత్రం.

విశ్వామిత్ర ఋషిం విభవ సంవత్సరే పౌష్యమాసే శుక్లపక్షే నవమ్యాం స్థిరవాసరే భరణీనక్షత్రజాతం మకురకుంభ రాశ్యధిపతిం, కిరీటినం సుఖాసీనం పత్నీపుత్రపరివారసమేతం

గ్రహమండలే ప్రవిష్ట మస్మి న్నధికరణే సూర్యగ్రహస్య పశ్చిమదిగ్భాగే ధనురాకారమండలే స్థాపితాయః ప్రతిమారూపేణ శ్నైశ్చరగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం యమాయ సోమగ్ం సునుత యమాయ జుహుతా హవిః,

యమగ్ం హ యజ్ఞో గచ్ఛ త్యగ్నిదూతో అరం కృతః

శ్నైశ్చర గ్రహాధిదేవతాం యమం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం శ్నైశ్చర గ్రహస్య దక్షిణతః యమ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం ప్రజాపతే న త్వదేతా న్యన్యో విశ్వాజాతాని పరి తా బభూవ,

యత్కామా స్తే జుహుమ స్తన్నో అస్తు వయగ్గ్ స్యామ పతయో రయీణామ్.

శ్నైశ్చరగ్రహప్రత్యధిదేవతాం ప్రజాపతిం సాంగం సాయుధం సవాహనం స శక్తిం పత్నీపుత్రపరివారసమేతం శ్నైశ్చరగ్రహస్యోత్తరతః ప్రజాపతి మావాహయామి స్థాపయామి పూజయామి.

### రాహుగ్రహం

8. కయానశ్చిత్రేత్యస్య మంత్రస్య, జవామదేవ ఋషిః, రాహుగ్రహో దేవతా, గాయత్రీ చ్ఛందః

(మమ) యజమానస్యాధి దేవతా ప్రత్యధి దేవతాసహిత రాహుగ్రహప్రసాదసిద్ధ్యర్థే రాహుగ్రహారాధనే వినియోగః.

శ్లో॥ పైఠీనసో బర్బరదేశజాత శ్శూర్పాసన స్సింహగత స్స్వభావః

యామ్యాననో నైరృతిది క్కరాళో వరప్రద శ్శూల సచర్మఖడ్గః.

నీలాంబరో నీలవపుః కిరీటీ కరాళవక్త్రః కరవాలశూలీ,

చతుర్భుజ శ్చర్మధరశ్చ రాహుస్సింహాధిరూఢో వరదోఽస్తు మహ్యమ్.

ఓం కయాన శ్చిత్ర ఆభువ దూతీ సదా వృధ స్సఖా

కయా శచిష్ఠయా వృతా

ఓం భూ ర్భువ స్సువః రాహు గ్రహమాగచ్ఛ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

రాహుంగ్రహం, నీలవర్ణం, నీలగంధం, నీలపుష్పం, నీలమాల్యాంబర ధరం. నీలచ్ఛత్రధ్వజపతాకాది శోభితం దివ్యరథసమారూఢం మేరుం ప్రదక్షిణీ కుర్వాణం నైర్ఋతి ముఖం, శూర్పాసనస్థం చతుర్భుజం కరాళవక్త్రం,ఖడ్గచర్మ ధరం, పైఠీనగోత్రం బర్బరదేశాధిపతిం రాక్షసనామసంవత్సరే భాద్రపద మాసే కృష్ణ పక్షే చతుర్దశ్యాం భానువాసరే విశాఖా, నక్షత్రజాతం సింహరాశి ప్రయుక్తం, కిరీటినం, సుఖాసీనం, సశక్తిం, పత్నీపుత్రపరివారసమేతం, గ్రహమండలే ప్రవిష్ఠ మస్మి న్నధికరణే సూర్యగ్రహస్య నైర్ఋతిదిగ్భాగే శూర్పాకార మండలే స్థాపిత లోహప్రతిమా రూపేణ రాహుగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం ఆయం గౌః పృశ్ని రక్రమీ దసద న్మాతర స్సువః

పితరం చ ప్రయం త్సువః

రాహు గ్రహాధిదేవతాంగాం సాంగాం సాయుధాం సవాహనాం సశక్తిం పుత్రపరివారసమేతం రాహుగ్రహస్య దక్షిణతః గా మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం నమో అస్తు సర్పేభ్యో యే కేచ పృథివీ మను

యే౽ంతరిక్షే యే దివి తేభ్య స్సర్పేభ్యో నమః.

రాహుగ్రహప్రత్యధిదేవతాం సర్పం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం రాహుగ్రహస్య ఉత్తరతః సర్ప మావాహయామి స్థాపయామి పూజయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## కేతుగ్రహం

9. కేతుం కృణ్వన్నిత్యస్య మంత్రస్య, మధుచ్ఛంద ఋషిః

కేతుగణో దేవతా గాయత్రీ చ్ఛందః

(మమ) యజమాన స్యాధి దేవతా ప్రత్యధిదేవతాసహిత కేతు గణప్రసాదసిద్ధ్యర్థే కేతుగణారాధనే వినియోగః.

శ్లో॥ ధ్వజాసనో జైమినిగోత్రజోంతర్వేదీషు దేశేషు విచిత్రవర్ణః.

యామ్యాననో వాయుదిశః ప్రఖడ్గచర్మాసిభి శ్చాప్లుతశ్చ కేతుః.

ధూమ్రోద్విబాహు ర్వరదో గదాభృ ద్గృధ్రాసనస్థో వికృతాననశ్చ,

కిరీటకేయూర విభూషి తాంగ స్సదాస్తు మే కేతుగణః ప్రశాంతః.

ఓం కేతుం కృణ్వ న్నకేతవే పేశో మర్యా అపేశసే సముష ద్భి రజాయథాః.

ఓం భూ ర్భువ స్సువః, కేతుగణేహా గచ్ఛ.

కేతుగణం చిత్రవర్ణం చిత్రగంధం చిత్రపుష్పం చిత్రమాల్యాంబరధరం చిత్రచ్ఛత్రధ్వజపతాకాదిశోభితం దివ్యరథసమారూఢం మేరుమప్రదక్షిణీ కుర్వాణం ధ్వజాసనస్థం దక్షిణాభిముఖం అంతర్వేది దేశాధిపతిం ద్విబాహుం గదాధరం జైమిని గోత్రం

రాక్షసనామ సంవత్సరే చైత్రమాసే కృష్ణపక్షే చతుర్దశ్యా మిందువాసరే రేవతీనక్షత్రజాతం కర్కటకరాశి ప్రయుక్తం సింహాసనాసీనం

గ్రహమండలే ప్రవిష్ట మస్మి న్నధికరణే సూర్యగ్రహస్య వాయవ్యదిగ్భాగే ధ్వజాకార మండలే స్థాపితపంచలోహ ప్రతిమారూపేణ కేతుగణ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం సచిత్రచిత్రం చితయంత మస్మే చిత్రక్షేత్రం చిత్రతమం వయోధాం

చంద్రం రయిం పురువీరం బృహంతం చంద్ర చంద్రాభిర్గృణతే యువస్వ.

కేతుగణాధిదేవతాం చిత్రగుప్తం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం కేతుగణస్య దక్షిణతః చిత్రగుప్త మావాహయామి స్థాపయామి పూజయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓం బ్రహ్మా దేవానాం పదవీః కవీనా మృషిర్విప్రాణాం

మహిషో మృగాణాం, శ్యేనో గృధ్రాణాగ్ం స్వధితి ర్వనానాగ్ం

సోమః పవిత్ర మత్యేతి రేభన్.

కేతుగణప్రత్యధిదేవతాం బ్రహ్మాణం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివారసమేతం కేతుగణ స్యోత్తరతః బ్రహ్మాణ మావాహయామి స్థాపయామి పూజయామి.

అధిదేవతా ప్రత్యధిదేవతా సహితాదిత్యాది నవగ్రహా దేవతాభ్యో నమః, ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాద్యం సమర్పయామి, అర్ఘ్యం సమర్పయామి, ఆచమనీయం సమర్పయామి. స్నానం సమర్పయామి, శుద్ధాచమనీయం సమర్పయామి. వస్త్రం సమర్పయామి. యజ్ఞోపవీతం సమర్పయామి, గంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, పుష్పాణి సమర్పయామి, ధూప మాఘ్రాపయామి, దీపం సమర్పయామి, నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, మంత్రపుష్పం సమర్పయామి.

అధిదేవతా ప్రత్యధిదేవతాసహితా దిత్యాది నవగ్రహా దేవతా ప్రసాదసిద్ధి రస్తు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# ఇంద్రాది దేవతల పూజ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**1.** ఓం ఇంద్రం వో; విశ్వతస్పరిహవామహే జనేభ్యః అస్మాక మస్తు కేవలః

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం ఇంద్రం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

**2.** ఓం అగ్నిం దూతం వృణీమహేహోతారం విశ్వవేదసం అస్య యజ్ఞస్య సుక్రతుమ్

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం అగ్నిం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

**3.** ఓం యమాయ సోమగ్ం సునుత యమాయ జుహుతాహవిః, యమగ్ం హయజ్ఞో గచ్ఛ త్యగ్నిదూతో అరంకృతః. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం యమం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

**4.** ఓం మోషుణః పరాపరా నిర్బుతి ర్దుర్హణా వధీత్ పదీష్ట తృష్ణయా సహ

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం నిర్బుతిం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

**5.** ఓం ఇమం మే వరుణ శ్రుధీ హవ మద్యా చ మృడయ త్వామవస్యు రాచకే

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం వరుణం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

**6.** ఓం తవవాయ వృతస్పతే త్వష్టుర్జామాత రద్భుత ఆవాంస్యా వృణీమహే.

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం వాయుం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

**7.** ఓం సోమో ధేనుగం సోమో అర్వంత మాశుగ్ం సోమో వీరం కర్మణ్యం దదాతు.

సాదన్యం విదథ్యగ్ం సభేయం పితు శ్రవణం యో దదాశదస్మై



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార
సమేతం కుబేరం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

8. ఓం తమీశానం జగతస్తస్థుషస్పతిం ధియం- జిన్వమవసే హూమహే వయం
పూషానో యథా వేదసామ సద్వృధే - రక్షితా పాయు రదబ్ధ స్వస్తయే. సాంగం సాయుధం సవాహనం
సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం ఈశానం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

ఇంద్రాద్యష్టదిక్పాలకదేవతాభ్యో నమః ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాద్యం సమర్పయామి, అర్ఘ్యం సమర్పయామి. ఆచమనీయం సమర్పయామి, స్నపయామి, వస్త్రం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, గంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, పుష్పాణి సమర్పయామి, ధూపమాఘ్రాపయామి, దీపం దర్శయామి, నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, మంత్రపుష్పం సమర్పయామి.

ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాప్రసాద సిద్ధిరస్తు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# శ్రీ సత్యనారాయణ పూజా

పంచామృత శోధనమ్

(సత్యనారాయణ ప్రతిమను తమలపాకుపై ఉంచి ఈ క్రింది విధముగా పంచామృతములతో శోధనము చేయవలెను).

1.ఆప్యాయస్వేతి క్షీరం, ఆప్యాయస్వ సమేతు తే విశ్వత స్సోమవృష్ణియం; భవావాజస్య సంగధే.

2. దధిక్రావ్ణ్ణ ఇతి దధి, దధిక్రావ్ణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః సురభినో ముఖాకర త్ప్రణ ఆయూగ్ంషి తారిషత్.

3. శుక్రమసీత్యాజ్యం; శుక్ర మసి జ్యోతి రసి తేజోసి దేవో వ స్సవితోత్పునా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యస్య రశ్మిభిః.

4. మధు వాతాఋతాయతే ఇతి మధు, మధు వాతా ఋతాయతే మధు క్షరంతి సింధవః. మాధ్వీ ర్న స్సంత్వోషధీః. మధు నక్త ముతోషసి మధుమ త్పార్థివగ్ం రజః, మధు ద్యౌ రస్తు నః పితా మధుమా న్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః, మాధ్వీ ర్గావో భవంతు నః.

5. స్వాదుః పవస్వేతి శుద్ధోదకం, స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే స్వాదు రింద్రాయ సుహవేతు నామ్నే, స్వాదు ర్మిత్రాయ వరుణాయ వాయవే – బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః. ఆపోహిష్ఠేతి శుద్ధోదకస్నానం. అపోహిష్ఠా మయోభువ – స్తాన ఊర్జేదధాతన, మహేరణాయ చక్షసే. యోవ శ్శివతమోరస, స్తస్యభాజయతేహనః – ఉశతీరివ మాతరః తస్మా అరంగ మామవో యస్య క్షయాయ జిన్వథ, ఆపో జనయథా చనః.

## ప్రాణప్రతిష్ఠాపనమ్

ఓం అస్య శ్రీప్రాణప్రతిష్ఠాపన మహామంత్రస్య, బ్రహ్మా విష్ణు మహేశ్వరా ఋషయః, ఋగ్యజుస్సామాథర్వణాని ఛందాంసి, ప్రాణశ్శక్తిః, పరా దేవతా, హ్రాం బీజం, హ్రీం శక్తిః క్రోం కీలకం, శ్రీ సత్యనారాయణ ప్రాణప్రతిష్ఠా సిద్ధ్యర్థే జ పే వినియోగః

### కరన్యాసః

హ్రాం అంగుష్ఠాభ్యాం నమః

హ్రీం తర్జనీభ్యాం నమః

హ్రూం మధ్యమాభ్యాం నమః

హ్రైం అనామికాభ్యాం నమః

హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## అంగన్యాసః

ప్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః

ప్రాం హృదయాయ నమః

ప్రీం శిరసే స్వాహా

ప్రూం శిఖాయై వషట్

ప్రైం కవచాయ హుం

ప్రౌం నేత్రత్రయాయ వౌషట్

ప్రః అస్త్రాయ ఫట్

ఓం భూ ర్భువ స్సువ రో మితి దిగ్బంధః.

ధ్యానమ్. శ్లో॥ శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం – విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం

లక్ష్మీ కాంతం కమలనయనం యోగి హృద్ధ్యానగమ్యం

వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్

ఓం ప్రాం ప్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ళం క్షం శ్రీ సత్యనారాయణ ప్రారో ఇహ ప్రాణ ఓం ప్రాం ప్రీం క్రోం శ్రీ సత్యనారాయణ సర్వేంద్రియాణి వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణా. ఇహైవాగత్య సుఖం చిరం తిష్ఠంతు స్వాహా

ఓం అసునీ తే పున రస్మాసు – చక్షుః పునః ప్రాణ మిహనో ధేహి భోగం

జ్యో క్పశ్యేమ సూర్య ముచ్చరంత మనుమతే మృడయా న స్స్వస్తి అమృతం వై ప్రాణాః అమృత మాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం శ్రీ సత్యనారాయణ మావాహయామి స్థాపయామి పూజయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## ఆసనమ్

ఓం పురుష ఏవేదగ్ం సర్వం, యు ద్భూతం యచ్చ భవ్యం

ఉతామృతత్వ స్యేశానః, యదన్నేనాఽతి రోహతి.

శ్లో॥ కల్పద్రుమూలే మణివేదిమధ్యే సింహాసనం స్వర్ణమయం విచిత్రం

విచిత్ర వస్త్రావృత మచ్యుత ప్రభో – గృహాణ లక్ష్మీధరణీ సమన్విత

శ్రీ సత్యనారాయణస్వామినే నమః, రత్నసింహాసనం సమర్పయామి.

## పాద్యమ్

ఏతావా నస్య మహిమా అతో జ్యాయాగ్శ్చపూరుషః

పాదోఽస్య విశ్వ భూతాని, త్రిపాద స్యాఽమృతం దివి.

శ్లో॥ నారాయణ నమస్తేఽస్తు నరకార్ణవతారక

పాద్యం గృహాణ దేవేశ మమ సౌఖ్యం వివర్ధయ

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః పాదయోః పాద్యం సమర్పయామి.

## అర్ఘ్యమ్

త్రిపా దూర్ధ్వ ఉదైత్పురుషః, పాదోఽస్యేహా భవాత్పునః

తతోవిష్వఙ్వ్య క్రామత్ సాశనానశనే అభి.

శ్లో॥ వ్యక్తావ్యక్తస్వరూపాయ హృషీకపతయే నమః

మయా నివేదితో భక్త్యా హ్యర్ఘ్యోయం ప్రతిగృహ్యతామ్

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః హస్తయో రర్ఘ్యం సమర్పయామి.

## ఆచమనీయమ్

తస్మా ద్విరా డజాయత విరాజో అధిపూరుషః

స జాతోత్య రిచ్యత

పశ్చా ద్భూమి మథో పురః.

శ్లో॥ మందాకిన్యాస్తు యద్వారి సర్వపాపహరం శుభం

తదిదం కల్పితం దేవ సమ్యా గాచమ్యతాం విభో

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః ఆచమనీయం సమర్పయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## స్నానమ్

యత్పురుషేణ హవిషా, దేవా యజ్ఞ మతన్వత

వసంతో అస్యాసీదాజ్యం, గ్రీష్మ ఇధ్మ శ్శర ద్ధవిః.

శ్లో॥ తీర్థోదకైః కాంచనకుంభ సం స్థై

స్సువాసితై ర్దేవ కృపారసార్ద్రైః

మయార్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జనిష్ఠ్యూతనదీప్రవాహ

శ్రీ సత్యనారాయణస్వామినే నమః, స్నానం సమర్పయామి.

## పంచామృతస్నానమ్

ఆప్యాయస్వ సమేతు తే విశ్వత స్సోమవృష్ణియం భవా వాజస్య సంగధే; దధిక్రావ్ణ్ణో అకారిషం జిష్ణో రశ్వస్య వాజినః, సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్, శుక్రమసి జ్యోతి రసి తేజోఽసి దేవో వస్సవితోత్పునా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్యరశ్మిభిః. మధువాతాఋతాయతే మధుక్షరంతి సింధవః మాధ్వీ ర్న స్సంత్వోషధీః, మధునక్తముతోషసి మధుమత్పార్థివగ్ం రజః, మధు ద్యౌ రస్తు నః. పితా, మధుమాన్నో వనస్పతి –ర్మధుమాగ్ం అస్తు సూర్యః, మాధ్వీ ర్గావో భవంతు నః. స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే – స్వాదురింద్రాయ సుహవేతు నామ్నే, స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః.

స్నానం పంచామృతైర్దేవ గృహాణ పురుషోత్తమ

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ ప్రణతిప్రియ

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః పంచామృత స్నానం సమర్పయామి.

## శుద్ధోదకస్నానమ్

ఆపో హిష్ఠా మయోభువ స్తాన ఊర్జే దధాతన, మహేరణాయ

చక్షసే. యోవ శ్శివతమో రస స్తస్య భాజయతేహ నః, ఉశతీరివ మాతరః

తస్మా అరంగమామవోయస్య క్షయాయ జిన్వథ, ఆపో జనయథా చ నః.

శ్లో॥నదీనాం చైవ సర్వాసా మానీతం నిర్మలోదకం

స్నానం స్వీకురు దేవేశ మయా దత్తం సురేశ్వర

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## వస్త్రమ్

సప్తాస్యాస న్పరిధయః, త్రిస్సప్త సమిధః కృతాః, దేవా యద్యజ్ఞం తన్వానాః. అబధ్న న్పురుషం పశుమ్.

శ్లో॥ వేదసూక్తసమాయుక్తే యజ్ఞసామ సమన్వితే

సర్వవర్ణ ప్రదే దేవ వాసవీతో వినిర్మితే శ్రీసత్యనారాయణ స్వామినే నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

## యజ్ఞోపవీతమ్

తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్, పురుషం జాతమగ్రతః

తేన దేవా అయజంత, సాధ్యా ఋషయశ్చ యే.

శ్లో॥ బ్రహ్మా విష్ణు మహేశానాం నిర్మితం బ్రహ్మ సూత్రకం

గృహాణ భగవన్ విష్ణో సర్వేష్టఫలదో భవ

శ్రీ సత్యనారాయణస్వామినే నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

## గంధః

తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః, సంభృతం పృషదాజ్యం

పశూగ్ స్తాగ్ శ్చక్రేవాయ వ్యాన్ ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే.

శ్లో॥ శ్రీఖండం చందనం దివ్యం గంధాఢ్యం సుమనోహరం

విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, దివ్య శ్రీచందనం సమర్పయామి.

## ఆభరణమ్

తస్మా ద్యజ్ఞా  త్సర్వహుతః ఋచ స్సామాని జజ్ఞిరే

ఛందాగ్ంసి జిజ్ఞిరే తస్మాత్, యజు స్తస్మాదజాయత.

శ్లో॥ హిరణ్యా హార కేయూర గ్రైవేయ మణికంకణైః

సుహారం భూషణై ర్యుక్తం గృహాణ పురుషోత్తమ

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, ఆభరణం సమర్పయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## పుష్పమ్

తస్మాదశ్వా అజాయంత, యే కే చోభయాదతః, గావో హ జజ్ఞిరే తస్మాత్, తస్మా జ్జాతా అజావయః.

శ్లో॥ మల్లికాది సుగంధీని మాలత్యాదీనివై ప్రభో

మయాఽఽహృతాని పూజార్థం పుష్పాణి ప్రతిగృహ్యతామ్

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, పుష్పాణి సమర్పయామి.

## అథాంగపూజా

1. ఓం కేశవాయ నమః పాదౌ పూజయామి
2. ఓం గోవిందాయ నమః గుల్ఫౌ పూజయామి
3. ఓం ఇందిరాపతయే నమః జంఘే పూజయామి
4. ఓం అనఘాయ నమః జానునీ పూజయామి
5. ఓం జనార్దనాయ నమః ఊరూ పూజయామి
6. ఓం విష్టర శ్రవసే నమః కటిం పూజయామి
7. ఓం కుక్షిస్థాఖిలభువనాయ నమః ఉదరం పూజయామి
8. ఓం లక్ష్మీవక్షస్థలాలయాయ నమః వక్షస్థలం పూజయామి
9. ఓం శంఖచక్రగదా శార్ఙ్గ పాణయే నమః బాహూన్ పూజయామి
10. ఓం కంబుకంఠాయ నమః కంఠం పూజయామి
11. ఓం పూర్ణేందు నిభ వక్త్రాయ నమః వక్త్రం పూజయామి
12. ఓం కుందకుట్మలదంతాయ నమః దంతా న్పూజయామి
13. ఓం నాసాగ్రమౌక్తికాయ నమః నాసికాం పూజయామి
14. ఓం సూర్యచంద్రాగ్ని ధారిణే నమః నే త్రాణి పూజయామి
15. ఓం సహస్రశిరసే నమః శిరః పూజయామి
16. ఓం శ్రీ సత్యనారాయణస్వామినే నమః ఓం సర్వాణ్యంగాని పూజయామి



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# అష్టోత్తర శతనామ పూజ

ఓం నారాయణాయ నమః

ఓం నరాయ నమః

ఓం శౌరయే నమః

ఓం చక్రపాణయే నమః

ఓం జనార్ధనాయ నమః

ఓం వాసుదేవాయ నమః

ఓం జగద్యోనయే నమః

ఓం వామనాయ నమః

ఓం జ్ఞానపంజరాయ నమః

ఓం శ్రీవల్లభాయ నమః

ఓం జగన్నాథాయ నమః

ఓం చతుర్మూర్తయే నమః

ఓం వ్యోమకేశాయ నమః

ఓం హృషీకేశాయ నమః

ఓం శంకరాయ నమః

ఓం గరుడధ్వజాయ నమః

ఓం నారసింహాయ నమః

ఓం మహాదేవాయ నమః

ఓం స్వయంభువే నమః

ఓం భువనేశ్వరాయ నమః



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓం శ్రీధరాయ నమః

ఓం దేవకీపుత్రాయ నమః

ఓం పార్థసారథయే నమః

ఓం అచ్యుతాయ నమః

ఓం శంఖపాణయే నమః

ఓం పరంజ్యోతిషే నమః

ఓం ఆత్మజ్యోతిషే నమః

ఓం అచంచలాయ నమః

ఓం శ్రీవత్సాంకాయ నమః

ఓం అఖిలాధారాయ నమః

ఓం సర్వలోకపతిప్రభవే నమః

ఓం త్రివిక్రమాయ నమః

ఓం త్రికాలజ్ఞానాయ నమః

ఓం త్రిధామ్నే నమః

ఓం కరుణాకరాయ నమః

ఓం సర్వజ్ఞాయ నమః

ఓం సర్వగాయ నమః

ఓం సర్వస్మై నమః

ఓం సర్వేశాయ నమః

ఓం సర్వసాక్షికాయ నమః



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓం హరయే నమః

ఓం శార్ఙ్గిణే నమః

ఓం హరయే నమః

ఓం శేషాయ నమః

ఓం హలాయుధాయ నమః

ఓం సహస్రబాహవే నమః

ఓం అవ్యక్తాయ నమః

ఓం సహస్రాక్షాయ నమః

ఓం అక్షరాయ నమః

ఓం క్షరాయ నమః

ఓం గజారిఘ్నాయ నమః

ఓం కేశవాయ నమః

ఓం కేశిమర్దనాయ నమః

ఓం కైటభారయే నమః

ఓం అవిద్యారయే నమః

ఓం కామదాయ నమః

ఓం కమలేక్షణాయ నమః

ఓం హంసశత్రవే నమః

ఓం అధర్మశత్రవే నమః

ఓం కాకుత్స్థాయ నమః



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓం ఖగవాహనాయ నమః

ఓం నీలాంబుదద్యుతయే నమః

ఓం నిత్యాయ నమః

ఓం నిత్యతృప్తాయ నమః

ఓం నిత్యానందదాయ నమః

ఓం సురాధ్యక్షాయ నమః

ఓం నిర్వికల్పాయ నమః

ఓం నిరంజనాయ నమః

ఓం బ్రహ్మణ్యాయ నమః

ఓం పృథివీనాథాయ నమః

ఓం పీతవాససే నమః

ఓం గుహాశ్రయాయ నమః

ఓం వేదగర్భాయ నమః

ఓం విభవే నమః

ఓం విష్ణవే నమః

ఓం శ్రీమతే నమః

ఓం త్రైలోక్యభూషణాయ నమః

ఓం యజ్ఞమూర్తయే నమః

ఓం అమేయాత్మనే నమః

ఓం వరదాయ నమః



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓం వాసవానుజాయ నమః

ఓం జితేంద్రియాయ నమః

ఓం జితక్రోధాయ నమః

ఓం సమదృష్టయే నమః

ఓం సనాతనాయ నమః

ఓం భక్తప్రియాయ నమః

ఓం జగత్పూజ్యాయ నమః

ఓం పరమాత్మనే నమః

ఓం అసురాంతకాయ నమః

ఓం సర్వలోకానామంతకాయ నమః

ఓం అనంతాయ నమః

ఓం అనంతవిక్రమాయ నమః

ఓం మాయాధారాయ నమః

ఓం నిరాధారాయ నమః

ఓం సర్వాధారాయ నమః

ఓం ధరాధరాయ నమః

ఓం నిష్కళంకాయ నమః

ఓం నిరాభాసాయ నమః

ఓం నిష్ప్రపంచాయ నమః

ఓం నిరామయాయ నమః



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓం భక్తవశ్యాయ నమః

ఓం మహోదారాయ నమః

ఓం పుణ్యకీర్తయే నమః

ఓం పురాతనాయ నమః

ఓం త్రికాలజ్ఞాయ నమః

ఓం విష్టరశ్రవసే నమః

ఓం చతుర్భుజాయ నమః

శ్రీ సత్యనారాయణస్వామినే నమః నానావిధ పరిమళపుష్పాణి సమర్పయామి



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## ధూపః

యు త్పురుషం వ్యదధుః, కతిధా వ్యకల్పయన్,

ముఖం కి మస్య కౌ బాహూ, కా వూరూ పాదా వుచ్యేతే.

శ్లో॥ దశాంగం గుగ్గులూపేతం సుగంధం సుమనోహరం,

ధూపం గృహాణ దేవేశ సర్వ దేవనమస్కృత.

శ్రీ సత్యనారాయణస్వామినే నమః, ధూప మాఘ్రాపయామి.

## దీపం

బ్రాహ్మణోஉస్య ముఖ మాసీత్, బాహూరాజన్యః కృతః

ఊరూ త దస్య యు ద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రో అజాయత.

శ్లో॥ ఘృతాక్తవర్తిసంయుక్తం వహ్నినా యోజితం ప్రియం,

దీపం గృహాణ దేవేశ త్రైలోక్యతిమిరాపహమ్.

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, దీపం దర్శయామి.

## నైవేద్యమ్

చంద్రమా మనసో జాతః చక్షో స్సూర్యో అజాయత

ముఖా దింద్ర శ్చాగ్నిశ్చ. ప్రాణా ద్వాయు రజాయత.

శ్లో॥ సౌవర్ణస్థాలిమధ్యే మణిగణఖచితే

గోఘృతాక్తాన్ సుపక్వాన్ భక్ష్యాన్ భోజ్యాంశ్చ

లేహ్యా నపరిమితరసాన్ చోష్య మన్నం నిధాయ

నానాశాకై రుపేతం దధిమధు సగుడ క్షీర పానీయయుక్తం

తాంబూలం చాప విష్ణోః ప్రతిదివస మహం మానసే కల్పయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

రాజాన్నం సూపసంయుక్తం శాకచోష్య సమన్వితం

ఘృత భక్ష్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతామ్.

ఓం భూ ర్భువ స్సువః, ఓం త త్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోద యాత్

సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతోపస్తరణ మసి,

ఓం ప్రాణాయ స్వాహా, ఓంఅపానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా,

శ్రీ సత్యనారాయణస్వామినే నమః, మహా నైవేద్యం సమర్పయామి

అమృతాపిధానమసి, ఉత్తరాపోశనం సమర్పయామి

హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి.

## తాంబూలమ్

నాభ్యా ఆసీ దంతరిక్షం, శీర్ష్ణో ద్యౌ స్సమవర్తత,

పద్భ్యాం భూమి ర్దిశ శ్రోత్రాత్, తథా లోకాగ్ం అకల్పయన్.

శ్లో॥ పూగీఫలై స్సకర్పూరై ర్నాగవల్లీదళై ర్యుతం

ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్.

శ్రీ సత్యనారాయణస్వామినే నమః, తాంబూలం సమర్పయామి.

## నీరాజనమ్

వేదాహమేతం పురుషం మహాంతం,

ఆదిత్యవర్ణం తమసస్తుపారే,

సర్వాణి రూపాణి విచిత్యధీరః,

నామాని కృత్వాఽభివదన్ యదాస్తే

సర్వప్రజాం మే గోపాయ అమృతత్వాయ జీవసే,

జాతాం జనిష్యమాణాం చ అమృతే సత్యే ప్రతిష్ఠితాం,

అథర్వపితుం మే గోపాయ రసమన్న మిహాయుషే,

అబద్ధాయో శీతతనో అవిషం నః పితుం కృణు,

శర్గస్య పశూన్ మే గోపాయ ద్విపదోయే చతుష్పదః,



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అష్టాశ్వాశ్వ యు ఇహాగ్నే యే ఛైతాష్ఠా ఆశుగాః
సప్రథ సభాం మే గోపాయ యే చ సభ్యాస్సభాసదః,
తా నింద్రియావతః కురు సర్వ మాయు రు పాసతాం.
అహే బుధ్నియ మంత్రం మే గోపాయ యమృషయ స్త్రైవిదా విదుః.
బుచ స్సామాని యజూగ్ంషి సాహి శ్రీ రమృతాసతామ్.
మా నో హిగ్ంసీ జ్జాతవేదో గా మశ్వం పురుషం జగత్,
అభిభ్ర దగ్న ఆగహి శ్రియా మా పరిపాతయ,
సమ్రాజంచ విరాజం చ అభిశ్రీ ర్యాచ నో గృహే.
లక్ష్మీ రాష్ట్రస్య యా ముఖే తయా మా సగ్ం సృజామసి.
సంతతశ్రీరస్తు, సర్వమంగళాని భవంతు

నిత్య శ్రీరస్తు నిత్యమంగళాని భవంతు.
శ్లో॥ నీరాజనం గృహాణేదం పంచవర్తి సమన్వితం,
తేజోరాశిమయం దత్తం గృహాణ త్వం సురేశ్వర.
శ్రీ సత్యనారాయణ స్వామినే నమః కర్పూర నీరాజనం సమర్పయామి.

## మంత్రపుష్పమ్

ధాతా పురస్తాద్యముదాజహార,
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః
తమేవం విద్వానమృత ఇహ భవతి.
నాన్యః పంథా అయనాయ విద్యతే.
ఓం సహస్ర శీర్ షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం,
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదం.
విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిం.
విశ్వమేవేదం పురుషస్త ద్విశ్వముప జీవతి,
పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతం.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం,

నారాయణ పరో జ్యోతి రాత్మా నారాయణః పరః,

నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః,

నారాయణపరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః,

యచ్చ కించిజ్జగ త్సర్వం దృశ్యతే శ్రూయతేఽపివా,

అంతర్బహిశ్చ త త్సర్వం  వ్యాప్య నారాయణ స్థితః,

అనంతమవ్యయం కవిగ్ం సముద్రేంతం విశ్వశంభువం

పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖం.

అధోనిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యాముపరి తిష్ఠతి,

జ్వాలమాలా కులం భాతి విశ్వస్యాయతనం మహత్,

సన్తతగ్ం శిలాభిస్తు లంబత్యాకోశ సన్నిభం.

తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితం,

తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః.

సోఽగ్రభు గ్విభజ న్తిష్ఠ న్నాహార మజరః కవిః.

తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయస్తస్య సంతతా,

సంతాపయతి స్వం దేహ మాపాదతలమస్తకః,

తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః,

నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా,

నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వత్యణూపమా,

తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః,



PDF created with pdfFactory trial version www.pdffactory.com

స బ్రహ్మ స శివ స్స హరి స్సేంద్ర స్సోక్షరం పరమః స్వరాట్.

రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే,

నమో వయం వై శ్రవణాయ కుర్మహే

స మే కామా న్కామకామాయ మహ్యం

కామేశ్వరో వైశ్రవణో దదాతు

కుబేరాయవైశ్రవణాయ మహారాజాయ నమః

తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః

దివీవ చక్షురాతతం,తద్విప్రాసో విపన్యవో జాగృవాంస స్సమింధతే విష్ణోర్యత్పరమం పదమ్.

శ్రీసత్యనారాయణ స్వామినే నమః, సువర్ణమంత్రపుష్పం సమర్పయామి.

(అని మంత్రపుష్పము సమర్పించి లేచి నిలబడి ముకుళితహస్తులై)

యాని కానిచ పాపాని జన్మాంతరకృతాని చ,

తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే.

పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః,

త్రాహి మాం కృపయా దేవ శరణా గతవత్సల.

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ,

తస్మా త్కారుణ్యభావేన రక్ష రక్ష జనార్ధన.

ప్రదక్షిణం కరిష్యామి సర్వభ్రమనివారణం,

సంసారసాగరా న్మాం త్వం ముద్ధరస్వ మహాప్రో.

శ్రీ సత్యనారాయణస్వామినే నమః ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

ఛత్రం సమర్పయామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

చామరం సమర్పయామి.

గీతం శ్రావయామి,

నృత్యం దర్శయామి,

నాట్యం సమర్పయామి,

సమస్తరాజోపచారాన్ సమర్పయామి.

## ప్రార్థనా

అమోఘం పుండరీకాక్షం నృసింహం దైత్యసూదనం,

హృషీకేశం జగన్నాథం వాగీశం వరదాయకమ్.

సగుణం చ గుణాతీతం గోవిందం గరుడధ్వజం.

జనార్దనం జనానందం జానకీవల్లభం హరిమ్.

ప్రణమామి సదా భక్త్యా నారాయణ మతఃపరం,

దుర్గమే విషమే ఘోరే శత్రుణా పరిపీడితః.

నిస్తారయతు సర్వేషు తథా,ఽనిష్టభయేషు చ

నామాన్యేతాని సంకీర్త్య ఫల మీప్సిత మాప్నుయాత్.

సత్యనారాయణ దేవం వందేఽహం కామదం ప్రభుం.

లీలయా వితతం విశ్వం యేన తస్మై నమోనమః.

శ్రీసత్యనారాయణస్వామినే నమః – ప్రార్థనానమస్కారాన్ సమర్పయామి.

## ఫలమ్

ఇదం ఫలం మయా దేవ స్థాపితం పురతస్తవ,

తేన మే సఫలాఽవాప్తి ర్భవే జ్జన్మని జన్మని



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శ్రీ సత్యనారాయణ స్వామినే నమః. ఫలం సమర్పయామి.

శ్లో॥ యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజా క్రియాధిషు,

న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్.

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్ధన,

యః త్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే.

అనయా ధ్యానావాహనాది షోడశోపచారపూజయా చ భగవాన్ సర్వాత్మకః

శ్రీ సత్యనారాయణ స్సుప్రీతో వరదో భవతు.

శ్రీ సత్యనారాయణ ప్రసాదం శిరసా గృహ్ణామి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# సత్యనారాయణ వ్రత కథా ప్రారంభం

ఒకసారి శౌనకాది మహామునులు నైమిశారణ్యంకి వెళ్ళి అక్కడున్న సూతమహామునిని చూశారు. ఆయనను "ఓ స్వామీ! సకల ఐశ్వర్యములు, పుత్రపౌత్రాభివృద్ధి, మోక్షం కలిగించే వ్రతం కాని తపో విశేషం కాని తెలపండి" అన్నారు.

"ఓ శౌనకాది మహామునులారా! పూర్వం ఇదే ప్రశ్న విష్ణుమూర్తిని నారదులవారు అడిగారు. ఆ విశేషాలు చెప్తాను వినండి" అన్నారు.

పూర్వం యోగీశ్వరుడైన నారదమహాముని లోకానుగ్రహం కోరి సకల లోకములు తిరిగాడు. అన్ని చోట్ల అందరు ఆనందంగానే ఉన్నారు కాని భూప్రపంచమైన మనుష్యలోకంలో మాత్రం అందరూ ఏదో రకమైన బాధలు పడటం గమనించాడు. ఆ దుఃఖం మనస్సుకి సంబంధించింది కావచ్చు, శరీరానికి సంబంధించింది కావచ్చు, ధనధాన్యాల కోసం కావచ్చు. కారణమేదైనా దుఃఖశాతం ఎక్కువే. ఇది చూసిన నారదముని చాలా విచారించి, తక్షణ కర్తవ్యం కోసం సరాసరి విష్ణుమూర్తి దగ్గర కెళ్ళాడు. నిర్మల శరీరకాంతితో నాలుగు చేతులలో శంఖ, చక్ర, గదా పద్మములు కలిగి సర్వాలంకృతుడైన విష్ణుమూర్తిని భక్తితో పూజించి

"ఓ పరమేశ్వరా! నీవు అపరిమితమైన శక్తిగలవాడవు. సర్వలోకాలకు మేలు చేయగల వాడవు ; భక్తుల కోర్కెలు తీర్చగలవాడవు." అనగా విని "భక్తా ఏమి నీకోరిక ?" అన్నాడు విష్ణుమూర్తి. "ఓ భగవంతుడా! మానవలోకంలో ప్రతి ఒక్కరు ఏదో విధంగా బాధపడుతూనే ఉన్నారు. ఒక్కరు కూడా సంతోషంగా నాకు కనిపించలేదు. వాళ్ళ కష్టాలు తీరే మార్గమే లేదా? నువ్వు తలచుకుంటే వారికి తరుణో పాయం చూపించలేవా. నా మీద నీకు ఏమాత్రం దయ ఉన్నా, వాళ్ళ మీదకి ఆ దయని విస్తరించు" అన్నాడు.

నారదముని దయాగుణానికి సంతోషించి దేవదేవుడు "ఓ నారదా! లోకశ్రేయస్సు కోరి నువ్వు మంచి చేయదల్చుకుంటే నేనెందుకు సాయ పడను? మానవులు తలుచుకోవాలే కాని వారి కష్టం చిటికెలో తొలగిపోయే వ్రతం ఒకటి ఉంది. ఎంతో పుణ్యం కలిగించే, కష్టాలని నివారించే వ్రతమొకటి ఉంది. దాని పేరు **సత్యనారాయణ వ్రతము.** దానిని యథావిధిగా ఆచరిస్తే ఇహలోకంలో సర్వసుఖాలు, పరలోకంలో మోక్షము రెండూ కలుగుతాయి" అన్నాడు.

"ఓ స్వామీ! ఆ వ్రత ఫల మెటువంటిది? దాని విధాన మేమిటి? ఇంతకు ముందు దీనినెవరు చేసారు? ఎప్పుడు చేయాలి? ఇవన్నీ వివరంగా చెప్పు" అన్నాడు నారదుడు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

దీనిని ఆషాడంలో కాని, కార్తీక మాసంలోకాని, మాఘమాసంలో కాని, వైశాఖంలో కాని ( ఆ, కా, మా, వై) ఏకాదశిరోజుకాని, పూర్ణిమనాడు కాని, సూర్యసంక్రమణ రోజుకాని చేస్తే శ్రేష్ఠం. అలా అని ఈ రోజుల్లోనే చేయాలని లేదు. ఏ రోజన్నా, ఏ నెలలో అన్నా, ఏ సంవత్సరములోనైనా చేయవచ్చు. నెలకొకసారి చేయవచ్చు, సంవత్సరానికొక సారి చేయవచ్చు. యుద్ధం ప్రారంభించే ముందుకాని, ఏదైనా పని ప్రారంభించే ముందుకాని, ఆపద కలిగి నప్పుడైనా, డబ్బు సమస్య ఎదురైనప్పుడైనా, ఎప్పుడైనా ఎందుకైనా చేయవచ్చు.

ప్రొద్దున్న లేచి, కాలకృత్యాలు తీర్చుకొని, ఈ విధంగా సంకల్పం చెప్పుకోవాలి: ''దేవతలందరికీ ప్రభువైన ఓ భగవంతుడా! నీ ప్రీతికొరకు నేను సత్యనారాయణ వ్రతం చేయబోతున్నాను. ఓ లక్ష్మీ పతీ! నా పై ప్రసన్నుడవు అవు.'' భవన్దేవ దేవేశ! సత్యనారాయణ వ్రతం తృప్త్యర్థం కరిష్యామి ప్రసీద కమలాపతే! సాయంకాలం మరల స్నానం చేసి రాత్రికి ముందు పూజించాలి (రాత్రి కుదరని వారు పొద్దున్న చేయవచ్చు). పూజాగృహాన్ని శుద్ధిచేసి, పిండితో ముగ్గులు వేసి అంచుగల కొత్త వస్త్రం (తెల్ల తువ్వాలు) వేయాలి. దాని మీద బియ్యము పోసి ఒక కలశ పాత్ర (వెండి, రాగి, ఇత్తడి ఏదైనా) పెట్టి దాని మీద కొబ్బరి కాయనుంచి దాని మీద

రవికెల గుడ్డ నుంచాలి. దాని మీద సత్యనారాయణస్వామి ప్రతిమను ( 20 చిన్నముల బంగారంతోకాని, 5 చిన్నములతో కాని చేయించి పెట్టవలెను. (అది కుదరని వారు ఫోటో పెట్టి పూజ చేయవచ్చు) ఈ ప్రతిమని పంచామృత స్నానం చేయించి మంటపముపై ఉంచాలి.

వినాయకుడు, లక్ష్మీదేవి, విష్ణువు, పార్వతీ పరమేశ్వరులు, సూర్యాది నవగ్రహాలు, ఇంద్రుడు మొదలగు అష్టదిక్పాలకులు ఈ స్వామికి అంగదేవతలు కనుక ముందుగా వారిని పూజించాలి. ముందుగా కలశంలో వరుణదేవుణ్ణి ప్రత్యేకంగా పూజించాలి. తరవాత గణేశుడు మొదలగు అయిదుగురిని కలశానికి ఉత్తరంగా ప్రతిష్ఠించి పూజించాలి.  తూర్పు మొదలైన దిక్కులలో ఇంద్రుడు మొదలగు దిక్పాలకులను నిర్మల మనస్సుతో పూజించాలి. ఇవన్నీ అయ్యాక కలశంలో భగవంతుడైన నారాయణున్ని పూజిస్తే, సకల శక్తి సంపన్నుడై, మిగతా అందరి దేవుళ్ళ అండదండలు కూడా ప్రసాదిస్తాడు.

దీనికి జాతి, మత, కుల విబేధాలు లేవు. ఏ వర్ణము వారైనా చేయవచ్చు. స్త్రీలు కూడా చేయవచ్చు. ''ఓ నారదా ఈ వ్రతము అన్నిరకాల సంపదలొసగును. దుఃఖం తొలగించుతుంది, ధనం వృద్ధి చెందుతుంది,

పుత్ర పౌత్రాభివృద్ధి కలుగుతుంది. వేయేల సకల సౌభాగ్యములు కలుగుతాయి'' అన్నాడు.

ఒక మంచి రోజు చూసి, బంధు మిత్రులను పిలిచి, పంచభక్ష్య పరమాన్నాలు చేసి, పూలు, ఫలములు కాని, భక్తి శ్రద్ధలతో పూజ జరిపి బ్రాహ్మణులకు దక్షిణ తాంబూలములిచ్చి, బంధు మిత్రులకు, బ్రాహ్మణులకు భోజనాలు పెట్టి, ప్రసాదము తాను తిని యితరులకు పెట్టాలి. ఇట్లా చేస్తే వాళ్ళు కోరిన కోరిక తీరి సంతోషముగా ఉంటారు. ఈ వ్రతము విశేషముగా కలియుగమునకు చెందినది అని విష్ణుమూర్తి చెప్పినట్లుగా సూత మహాముని చెప్పాడు.

ప్రథమాధ్యాయము ముగిసినది



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఓ ఋషులారా! పూర్వం ఈ వ్రతమును ఎవరు ఆచరించారో చెప్తాను వినండి. కాశీపట్టణములో ఒక చాల బీద బ్రాహ్మణుడుండేవాడు. తినటానికి సరియైన తిండిలేక చాలా బాధపడుతుండేవాడు. అతని బాధ చూసి జాలిపడి శ్రీమన్నారాయణుడు ఒక ముసలి బ్రాహ్మణుడి రూపంలో ప్రత్యక్షమయి అతని కష్టమేమిటో చెప్పమని అడిగాడు. ఆ బాహ్మణుడు తన పేదరికం తొలగే మార్గం చెప్పమని కోరాడు. దానికా మహా విష్ణువు సత్యనారాయణుడని పేరు గల విష్ణువు సకల కోరికలు తీరుస్తాడు. సమస్త దుఃఖములు తొలగిస్తాడు. నీవు ఆ వ్రతం చేయమని, దీని వివరాలు చెప్పి అక్కడికక్కడే అంతర్ధాన మయ్యాడు.

ఆ రాత్రి ఆ బ్రాహ్మణుడు నిద్రపోక, వ్రతం చేయాలనే సంకల్పంతో మేల్కొని, మర్నాడుదయాన్నే బిక్షాటనకు బయలు దేరాడు. ఆశ్చర్యంగా రోజుకన్నా చాలా ఎక్కువగా ధనము సమకూడింది. దానితో బంధుమిత్రులను పిలిచి వ్రతము చేసాడు. దేవుడు చెప్పినట్లుగానే అతని కష్టములన్నీ తొలగి సర్వసంపదలకధికారి అయ్యాడు. అప్పటినుంచి అతను ప్రతి నెలా ఈ వ్రతం చేసి అన్ని పాపాల నుంచి విముక్తి పొంది, అతి దుర్లభమైన మోక్షమును పొందాడు.

కాబట్టి ఈ వ్రతమును ఏమనుష్యుడు చేస్తాడో అతనికి సర్వదుఃఖములు తొలగుతాయి. ఋషులు ఈ బ్రాహ్మణుడి వలన విని వేరే ఎవరు చేసారో తెలపమని కోరుతారు.

ఈ బ్రాహ్మణుడు యధావిధిగా వ్రతం విడవకుండా చేయుచుండగా, ఒక రోజు ఒక కట్టెలమ్మే అతను అక్కడికి అనుకోకుండా వచ్చాడు.  బాగ దాహం వేసి, నీళ్ళ అడుగుదామని వస్తే, అక్కడ ఏదో పూజ అవుతూండటం చూసి ఆ బ్రాహ్మణుడిని దాని విశేషమేమిటో చెప్పమంటాడు. బ్రాహ్మణుడు తన కథంతా వివరంగా చెప్పి, ఎలా కష్టములు తొలగుతాయో చెప్పేసరికి, ఆ కట్టెలమ్మే అతనికి ఆ వ్రతం మీద బాగా గురి కుదురుతుంది. ఆ వ్రతమయ్యేవరకు ఉండి తీర్థ ప్రసాదాలు తీసుకుని, వెంటనే తను కూడా చేయాలని సంకల్పించుకుంటాడు. ఈ కట్టెలమ్మే డబ్బు ఎంత వస్తే అంతలో చేస్తానను కుంటాడు;  అనుకోవటమే తడవు ఎప్పటికన్నా రెట్టింపు ధనం వచ్చింది. అతను కూడా బంధుమిత్రులతో వ్రతం చేసాడు. నిర్మలమైన మనస్సుతో మంచి అరటిపళ్ళు, చక్కెర, నెయ్యి, పాలు, గోధుమ పిండి వీటినన్నింటిని కొని నైవేద్యం పెట్టాడు. ఈ వ్రత మహత్యముచే పుత్రపౌత్రాభివృద్ధి కలిగి ఇహ లోకంలో సంతోషంగా జీవించి సత్యలోకమునకు చేరాడు.

ద్వితీయాధ్యాయము ముగిసినది



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పూర్వము సత్యవాక్కుగల ఉల్కాముఖుడనే రాజొ కతను ఉండేవాడు. అతడు సత్ప్రవర్తన కలిగి ఉండేవాడు. అతను భద్రశీలా అను నదీతీరమున భార్యతో కలిసి సత్యవ్రత మాచరిస్తుండేవాడు.

అలా వ్రతము చేయుచుండగా అక్కడికి వ్యాపారం చేసే ఒక వైశ్యుడు వచ్చి, ''ఓ రాజా! ఇది ఏమి వ్రతము? దీని ఫలితమేమిటి'' అన్నాడు. రాజు వివరంగా చెప్పి ''నాకు పిల్లలు లేరు, పిల్లలు పుట్టటానికి చేస్తున్నాను'' అనగానే ఆ వైశ్యుడు, ఓ ''రాజా! నాక్కూడా లేరు, నేనుకూడ చేస్తాను'', అంటూ ఆరోజు ఇంక వ్యాపారానికి స్వస్తి చెప్పి తొందరగా ఇంటికెళ్ళి భార్య లీలావతికీ విషయం చెప్పాడు. తనకు ఎప్పుడు సంతానము కలుగుతుందో అప్పుడే ఈ వ్రతం ఆచరిస్తానని మొక్కుకున్నాడు.

కోరిన కోర్కెలు తీర్చే సత్యదేవుడు అతనికి ఒక కుమార్తెని ప్రసాదించాడు. ఆపద మొక్కులు సంపద మరపులు అని ఊర్కే అనలేదు. అమ్మాయికి కళావతి అని నామ కరణం చేసారు కాని ఆ వేడుకల్లో స్వామిని మరిచాడు. ఆ అమ్మాయి దినదినము శుక్లపక్ష చంద్రుని లాగా వృద్ధిపొంది యుక్త వయస్కురాలైంది. భార్య ఎప్పుడు గుర్తు చేసినా పెళ్ళికి చేద్దాంలే అని నిర్లక్ష్యం చేస్తూవచ్చాడు.

యుక్త వయస్సు రాగానే, తగిన వరుడికోసం విచారిస్తే కాంచన నగరంలో ఒక సుందరుడు, గుణవంతుడైన వైశ్య కుమారుడున్నాడని విని అతనితో పెళ్ళి నిశ్చయించాడు. అప్పుడైనా మాట నిలబెట్టుకున్నాడా అంటే పెళ్ళి సంబరంలో పడి దేవుడ్ని మరిచాడు. దేవుడి సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది కదా! దాంతో నారాయణమూర్తి కోపించిన వాడై తగిన సమయం కోసం వేచి ఉన్నాడు.

కొంత కాలమయ్యాక మామా, అల్లుడు కలిసి వ్యాపార నిమిత్తం చంద్రకేతు రాజకుమారుడుండే రత్నసాను పురానికి వెళ్ళారు. ఆడిన మాట తప్పిన వైశ్యునికి గొప్ప దుఃఖము కలగాలని సత్యనారాయణ స్వామి శపిస్తాడు. ఆ శాప వశముచే ఎవరో చేసిన నేరానికి వీళ్ళు బలవుతారు. ఒక దొంగ రాజు సొమ్ము దొంగిలించి భటులు వెంటబడుతుంటే భయపడి వీళ్ళున్న చోట ఆ డబ్బు వదిలేసి పారిపోయాడు. ఇంకేముంది? ఆ భటులు మామ, అల్లుళ్ళనే పట్టుకుపోయారు. రాజు వారిని భయంకరమైన కారాగృహంలో బంధించి వాళ్ళ డబ్బంతా స్వాధీన పరచుకున్నాడు.

వాళ్ల కష్టాలు అక్కడితో ఆగలేదు. సత్యనారాయణ స్వామి శాపవశాన్న ఇక్కడ యింటి దగ్గర పరిస్థితికూడా విషమించింది. ఇంట్లో దొంగలు పడి సొమ్మంతా అపహరించారు. తినటానికి తిండిలేక, సరియైన ఆరోగ్యం లేక ఇల్లిల్లు తిరిగి డబ్బు సంపాదించేవారు.

అలా తిరుగుతుండగా ఒక రోజు ఎవరింట్లోనో సత్యనారాయణ వ్రతం చేస్తూంటే చూసి, చివరి వరకు ఉండి, తీర్థప్రసాదాలు తీస్కుని ఇంటికి వస్తుంది, కళావతి ఆలశ్యంగా ఇంటికి చేరిన పెళ్ళైన కూతుర్ని ముందు విషయం వినకుండా నానా దుర్భాషలాడింది తల్లి. తర్వాత విషయం విని తన తప్పు తెలుసుకుంటుంది. అంతే కాకుండా తాము మర్చిపోయిన సత్యదేవుని వ్రతం ఇప్పటికైనా చేయాలని నిశ్చయించి, భర్తా, అల్లుడి రాకకోసం ఆగకుండా వెంటనే బంధు మిత్రులతో కూడి ఆ వ్రతం నిష్ఠగా చేసి,భక్తిగా దేవుడ్ని వేడుకుంది. తన భర్తను, అల్లుడ్ని క్షేమంగా ఇంటికి చేర్చమని. పశ్చాత్తాపానికి మించిన శిక్షలేదని లీలావతి పశ్చాత్తాపానికి భక్తి శ్రద్ధలకు కరిగిన సత్యదేవుడు వెంటనే తగిన చర్య తీసుకున్నాడు. సత్యదేవుడు చంద్ర కేతు మహారాజు కలలో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కప్పించి, ఆ వైశ్యులు అమాయకులని, వాళ్ళని విడుదలచేసి వాళ్ళ డబ్బులు వాళ్ళకిమ్మని, అలా చేయని పక్షంలో అతనికి రాజ్యనష్టం, పుత్రశోకం, ధన నష్టం కలుగుతుందని బెదిరించాడు. సత్యదేవుడు కోరిన రీతిగానే ఆ రాజు మర్నాడు నిండుకొలువులో తన స్వప్న వృత్తాంతం చెప్పి ఆ వైశ్యులని చెఱనుండి విడిపించాడు. ఆ వైశ్యులకు ఇంక భయము లేదని, దైవ వశము వలన ఈ దుఃఖము కలిగిందని చెప్పి, వాళ్ళకి స్నానపానాదులు చేయించి, మంచి బట్టలు యిచ్చి, వాళ్ళకి రెట్టింపు డబ్బు యిచ్చి వెళ్ళిరమ్మని ఆశీర్వదించి పంపాడు.

తృతీయాధ్యాయము ముగిసినది

రాజు వద్ద సెలవు తీసుకుని వైశ్యులు తమ ఊరికి తిరుగు ప్రయాణం చేస్తున్నారు. వాళ్ళని పరీక్షించటానికి సత్యనారాయణ స్వామి త్రిదండి సన్యాసి వేషధారియై వచ్చి, ''మీ ఓడలో ఏం ఉంద''ని అడిగాడు. వైశ్యులు ఈ సన్యాసిని లెక్కచేయక పొగరుగా ''ఓ దండీ! ఏముంటే నీకెందుకు దొంగిలించటానికి వచ్చావా? ఆకులు, అలములు తప్ప ఏమీ లేవు పొమ్మ''ని పరిహాసాలాడారు. ''తథాస్తు!'' అని అంతర్ధాన మయ్యాడు. దండి వెళ్ళిన తర్వాత వైశ్యుడు లేచి ఓడ కేసి చూడగా అతను పలికినట్లే ఆకులలములు తప్ప ఏమీ లేకపోవటంతో మూర్ఛపోయినంత పనయి, దుఃఖించసాగాడు. అల్లుడు వెంటనే ''మామా! ఇది ఆ త్రిదండి శాపమే! ఆయన చూస్తే సర్వశక్తి సంపన్నుడుగా నున్నాడు. ఎలాగైనా అతన్ని పోయి వేడుకుందాం పదండి'' అన్నాడు.

అలాగే మామ అల్లుడు త్రిదండిని వెతుకుతూ వెళ్ళి ఆయన్ని చూసి వినయంగా మ్రొకరిల్లి తెలియక చేసిన అపరాధాన్ని మన్నించండి అని పదే పదే వేడుకున్నారు. అప్పుడు ఆ త్రిదండి, ''బాధపడకు! నువ్వు నీ మాటనుల్లంఘించావు. నా పూజకు విముఖుడయ్యావు. అందుకే నీకు మాటిమాటికీ దుఃఖం కలుగుతోంది'' అన్నాడు అప్పుడు జ్ఞానోదయమైన వైశ్యుడు వెంటనే దేవదేవుడినిలా కీర్తించాడు. ''ఓ నారాయణమూర్తీ!

బ్రహ్మాది సమస్త దేవతలే మాయా మోహితులై ఒక్కోసారి నీ గొప్పతనమును గుర్తించలేరు. మూఢుడనగు నేనెలా తెలుసుకొనగలను? కావున ఆగ్రహించక ప్రసన్నుడవు కమ్ము. నాశక్తి కొలది నిన్ను ప్రార్థిస్తున్నాను. నాకు నా ధనము తిరిగి ప్రసాదించు స్వామీ!'' అన్న ప్రార్థనకు ప్రసన్నుడయిన దేవుడు వారి కోరిక నెరవేర్చాడు.

మళ్ళీ ధనముతో నిండిన ఓడతో తిరుగుప్రయాణం కట్టాడు. తన ఊరు సమీపించగానే వాళ్ళు వస్తున్న వార్త చెప్పమని తన అనుంగ భటుడిని పంపాడు. అదే సమయంలో ఇక్కడ కళావతి, లీలావతి సత్యనారాయణ స్వామి పూజ చేస్తున్నారు. అది చివరలో ఉంది. ఆ సంతోషవార్త విన్న వెంటనే తల్లి పూజ ముగించి కళావతిని రమ్మని పిలిచింది. భర్త క్షేమంగా వచ్చాడన్న సంతోషంతో కళావతి తీర్థ ప్రసాదాలు తీసుకోకుండానే ఒడ్డుకు పరుగెత్తుకొచ్చింది. అది చూసి ఆగ్రహించిన సత్యనారాయణ స్వామి వైశ్యుడు దిగగానే అల్లుడు ధనంతో ఉన్న ఓడ మునిగి పోయేలా చేసాడు.

కళావతి భర్త కనబడక పోవటంతో ఎంత దుఃఖించింది. ఆమె దురవస్థ చూసి తండ్రి, బంధువులు అందరూ చాలా బాధపడ్డారు. లీలావతి భర్తను చూసి, ''ఓ స్వామీ! ఇది అంతా ఆ భగవంతుని మాయ! ఆ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నారాయణుని యొక్క మాయని తెలుసుకొన శక్తులెవరు?'' అని విలపించింది. కళావతి తన భర్తతో సహగమనం చేయటానికి ఉద్యుక్తురాలయింది. ఆ వైశ్యుడు తన శక్తి కొలది సత్యదేవుని పూజ చేస్తానని, ఆ దేవుని తలుచుకొని పదే పదే సాష్టాంగ నమస్కారం చేసాడు.

అప్పుడు సత్యదేవుడా వైశ్యుని యొక్క భక్తి విధేయతలను చూసి ప్రసన్నుడై అశరీరవాణిగా పలికాడు. ''ఓ సాధూ! నీ కుమార్తె నా ప్రసాదమును తినకుండా భర్తను చూడటానికి పరుగెత్తుకు వచ్చింది. అందుకే ఇలా జరిగింది. ఇప్పుడు ఇంటికి పోయి తినివస్తే అంతా సవ్యంగా జరుగుతుంది.''

కళావతి అలాగే చేసింది. ఆమె భర్త నవ్వుతూ ఒడ్డుకి చేరాడు. అక్కడికక్కడే, అప్పటికప్పుడే ఆ వైశ్యుడు సత్యదేవుని పూజ చేసి ఆ తర్వాతే ఇంటికెళ్ళాడు. అప్పట్నుంచి ప్రతి పూర్ణిమకి, సంక్రాంతికి పూజచేసి ఇహపర సుఖములను పొందాడు.

చతుర్థోధ్యాయము ముగిసినది

ప్రజారంజకంగా పాలించే తుంగధ్వజుడనే రాజొకడు గలడు. ఒకసారి అతను వేటకి పోయి బాగా అలసి ఒక చెట్టుకింద సేద దీరుతున్నాడు. అక్కడ గోపకులు ఎంతో భక్తితో సత్యనారాయణ పూజ చేసి, రాజుకి భక్తి శ్రద్ధలతో ప్రసాదం తీసుకుని వచ్చి ఇచ్చారు. హీన కులస్తులు ఇచ్చిన ప్రసాదం భుజించటం ఇష్టంలేక రాజు అది తినకుండానే తన రాజ్యానికి వెళ్ళిపోయాడు.

అతని ధిక్కారానికి శిక్షగా అతని నూరుగురు కొడుకులు మరణించారు. ధనధాన్యములు అన్నీ నశించాయి. రాజు తన సత్యదేవుని లెక్కచేయక పోవటం చేతనే ఇలా జరిగిందని గ్రహించి ఆ గోపకుల దగ్గరకెళ్ళి వాళ్ళతో కలిసి సత్యదేవుని పూజించాడు. అప్పుడతని నూరుగురు కొడుకులను, ధనధాన్యములను తిరిగి పొందాడు.

''ఓ మునులారా! చూసారా ఎవరు మిక్కిలి దుర్లభమైన ఈ సత్యపూజ చేస్తారో వారు సత్యదేవుని కృపచే ధనధాన్యలు పొందుతారు. నాలుగు వర్ణాలలో ఏ వర్ణం వారైనా చేయొచ్చు. ఎప్పుడైనా చేయొచ్చు. పుత్రులని పొందుతారు. బంధ విముక్తి పొందుతారు. భీతుడు భయం కోల్పోతాడు. చివరికి సత్యపురమునకి వెళ్తాడు.

''శౌనకాది మునులారా! ఏ వ్రతముచే మనుష్యుడు దుఃఖముక్తి గల వాడవుతాడో అట్టి సత్యనారాయణ

వ్రతము చెప్పాను. ఇది విశేషముగ కలియుగమున ఫలప్రదముగ నుంటుంది. ఈ దేవుడ్ని సత్యేశ్వరుడని, సత్యనారాయణుడని, సత్యదేవుడని చెప్తారు. సత్యదేవుడు  అనేకరూపములను ధరించి కోరిన కోర్కెలు తీర్చి సత్యరూపుడు కాగలడు. కావున ఓ మునిశ్రేష్ఠులారా! ఈ వ్రతమును నిత్యము ఎవరు చేస్తారో ఎవరు వింటారో వారి పాపములు సత్యదేవుని కృపచే నశించునని శౌనకాది మహామునులకు సూతుడు చెప్పాడు.

# శ్రీ సత్యనారాయణ వ్రతం సంపూర్ణం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

keywords: satyanarayana swamy vari vratam katha, satyanarayana swami vari vrata katha, srI annavaram satyanarayana swami vari vratam, vighnESwara puja, satyanarayana ashTOttara Sata nAmAvaLi, mantrapushpam, naivEdyam, nIrAjanam, navagraha stotram, telugu lO vratamulu, vrata kathalu, vrata kadhalu, vratam

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com